## ఎవనికి కావాలె.. కాంగ్రెసోడి మూడు గంటల కరెంటు..



ఇనుగుర్తి: కాంగ్రెస్ పార్టీ అంటేనే కబ్జాల పార్టీ అని పేరున్నది. తెలంగాణ ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ సారు ఇచ్చే 24గంటల కరెంటును తీసేసి 3గంటల కరెంటు చాలు అంటున్నరు కాంగ్రెసోళ్లు. ఎవనికి కావాలే ఆ మూడు గంటల కరెంటు. అసలు మూడు గంటల్లో మూడు ఒక్క మడి కూడా పారవు. ఎవుసం అంటే తెలువని కాంగ్రెస్ పార్టీ వాళ్లు మాట్లాడుతుంటే బాధైతాంది. రైతుల బతుకులు బాగుండాలంటే మంచిగ ఆలోచన చేయాలే. గతంలో కాంగ్రెస్ పాలనలో కరెంటు, నీళ్లు లేక పొలాలు బీడుగా ఉండేవి. కేసీఆర్ పుణ్యమాని ఇప్పుడు పంటలు పండించుకొని సంతోషంగా బతుకుతున్నం. ఇంతకన్నా మాకు ఏం కావాలె.. మళ్లా బీఆర్ఎస్ ప్రభుత్వం రావాలె.. వస్తది..

*–మాలోత్ మంగ్యానాయక్, రైతు, అయ్యగారిపల్లి*

## ధరణి తీసేస్తే పట్వారీ వ్యవస్థ వస్తది.. రైతులు ఆగమైతరు



కేసముద్రం: బీఆర్ఎస్ ప్రభుత్వం రాక ముందు పట్వారీ వ్యవస్థ వల్ల రైతులంతా ఎన్నో ఇబ్బందులు పడ్డరు. పహాణీ కావాలంటే పట్వారీ వద్దకు వెళ్లి పైసలు ఇచ్చి పహాణీ తీసుకునేది. ఏదైనా రాయాలన్నా, భూమి కొని పట్టా చేసుకున్న తర్వాత రికార్డుల్లోకి ఎక్కించి మ్యుటేషన్ చేయాలన్నా, పట్టా పాస్ పుస్తకం కావాలన్నా తాసీల్దార్ కార్యాలయం చుట్టూ నెలల తరబడి తిరుగాల్సి వచ్చేది. కావాలనే భూ రికార్డుల్లో పేర్లను మార్చేవారు. సీఎం కేసీఆర్ సార్ ధరణితో భరోసా ఇచ్చిండు. భూమి కొంటే మీ సేవాలో స్లాట్ బుక్ చేసుకున్న మరునాడు తహసీల్దార్ కార్యాలయంలో పాస్ పుస్తకం అందిస్తున్నారు. పైరవీలు లేకుండా పని పూర్తవుతున్నది. కేసీఆర్ నిర్ణయంతో అన్ని వర్గాల వారు సంతోషంగా ఉన్నరు.

*–జాటోత్ వాల్య, రైతు, తిమ్మంపేట*





గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

## పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లోకి..

**పార్టీ మహబూబాబాద్ అభ్యర్థి, ఎమ్మెల్యే శంకర్‌నాయక్**

కేసముద్రం, నవంబర్ 25 : సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్, బీజేపీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని పార్టీ మహబూబాబాద్ అభ్యర్థి, ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. మండలంలోని సబ్‌స్టేషన్ తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ ఉపసర్పంచ్ వాంకుడోత్ సురేందర్‌నాయక్, వార్డు సభ్యులు వాంకుడోత్ కమలమ్మ, వాంకుడోత్ బిక్రమ్మ, యూత్ నాయకులు బానోత్ రాజునాయక్ శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ అధికారంలో ఉంటేనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వోలం చంద్రమోహన్ , జడ్పీటీసీ శ్రీనాథ్ రెడ్డి, సర్పంచుల ఫోరమ్ జిల్లా అధ్యక్షుడు మాధారపు సత్యనారాయణరావు, పార్టీ రాష్ట్రనాయకుడు నీలం దుర్గేశ్, సింగిల్ విండో డైరెక్టర్ కొండ్రెడ్డి రవీందర్‌రెడ్డి , గ్రామ అధ్యక్షుడు రవీందర్‌నాయక్, విజయ్ నాయక్, బీ రవీందర్‌నాయక్, జీ సురేశ్, తరుణ్‌నాయక్ పాల్గొన్నారు.



మహబూబాబాద్ రూరల్: మంత్రి రోడ్‌షోకు వెళ్తున్న బేతోలు నాయకులు

## మంత్రి రోడ్‌షోకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 25: పట్టణంలోని ఎమ్మార్వో, ఇందిరా నగర్‌సెంటర్‌లో శనివారం నిర్వహించిన వైద్యారోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు రోడ్ షోకు మండల పరిధిలోని బేతోలు గ్రామ పార్టీ నాయకులు భారీగా తరలి వచ్చారు. కాంగ్రెస్ పార్టీ మోసాలను ఎండగడ్డి బీఆర్ఎస్‌కు అండగా నిలిచి కారు గుర్తుకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు షేక్ యూసుఫ్, ఖాదర్ బాబా, జీ సంతోష్, జావిద్, రఫీ, జానీ పాల్గొన్నారు.

కేసముద్రం: జిల్లా కేంద్రంలో మంత్రి హరీశ్‌రావు రోడ్ షోకు కేసముద్రం నుంచి బీఆర్ఎస్ నాయకులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. బైక్‌లు, ట్రాక్టర్లు, ఆటోల్లో వెళ్లారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని పేదలు అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్‌ను మరోసారి గెలిపించాలని కోరారు. తరలివెళ్లిన వారిలో ఎంపీపీ ఓలం చంద్రమోహన్, జడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మాదారపు సత్యనారాయణరావు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నీలం దుర్గేశ్, ఊకంటి యాకూబ్‌రెడ్డి, నాయకులు నజీర్ అహ్మద్, కముటం శ్రీనివాస్, డీ వెంకన్న, కే రవీందర్‌రెడ్డి, జీ రమేశ్, పీ వెంకన్న, రవీందర్‌గౌడ్, హరీశ్‌నాయక్, వీరునాయక్, శ్రీను, ఎస్ నరేశ్, మురళి, శ్రీనివాస్‌రెడ్డి, గోపి పాల్గొన్నారు.



కేసముద్రం: బైక్‌లపై ర్యాలీగా తరలివెళ్తున్న పార్టీ నాయకులు

## కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి

- **బానోత్ శంకర్‌నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి**
- **పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు**
- **బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు**

కేసముద్రం, నవంబర్ 25: కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉంటేనే తెలంగాణ మరింత అభివృద్ధి చెందుతుందని బీఆర్ఎస్ మహబూబాబాద్ అభ్యర్థి, ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ కుమార్తె తేజస్విని అన్నారు. మండలంలోని అమినాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు శుక్రవారం రాత్రి సర్పంచ్ పురం రాజమణి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఆమె కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం తేజస్విని మాట్లాడుతూ.. గత పాలకులు రైతులను, వ్యవసాయ రంగాన్ని విస్మరిస్తే సీఎం కేసీఆర్ నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో సాగు నీరు, కరెంట్ లేక తెలంగాణ ఎడారిగా మారిందని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ సాగునీరు, 24 గంటల కరెంట్‌తో పాటు పెట్టుబడి సాయం అందించి తెలంగాణను సస్యశ్యామలం చేశారన్నారు. నూతన జిల్లాలు, మండలాలు, గ్రామాలను ఏర్పాటు చేసి ఉద్యోగ అవకాశాలు కల్పించారని, విదేశాల నుంచి పెట్టుబడులను ఆహ్వానించి పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగాలు అందించాని తెలిపారు. పేదల అభివృద్ధి కోసం అనేక పథకాలు అమలు చేస్తూ అండగా నిలిచారని వివరించారు. కేసీఆర్ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వస్తే రూ.400కే గ్యాస్, ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా అందిస్తారని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి శంకర్‌నాయక్‌ను మరోసారి గెలిపిస్తే మానుకోటను బంగారు కోటగా మారుస్తారని పేర్కొన్నారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో యార రమేశ్, పిచ్చయ్య, వాసుదేవరెడ్డి, నూకల బ్రహ్మం ఉన్నారు.



కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న తేజస్విని, రాజమణి

కార్యక్రమంలో సోలాపురపు యాకూబ్‌రెడ్డి, పాయిరాల ప్రభాకర్, మాధవరెడ్డి, తరాల సంపత్, పాయిరాల శరత్, రావుల వెంకన్న, యుగేంధర్ పాల్గొన్నారు.

### కాంగ్రెస్‌కు ఓటు వేస్తే గోస పడతాం

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 25: కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే మోసపోయి గోస పడుతామని బీఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు ఇస్లావత్ కవితారాంజీనాయక్ అన్నారు. శనివారం మండలంలోని అమనగల్, గుండాలగడ్డ తండా పరిధిలోని వరికోత కూలీలకు మ్యానిఫెస్టోను వివరించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ కేవలం ఓట్ల కోసమే మాయ మాటలు చెబుతున్నదని ప్రజలు నమ్మి మోస పోవద్దన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలో గ్రామాల్లో ఏమాత్రం అభివృద్ధి చేయలేదని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ ప్రతి కాలనీకి సీసీ రోడ్లు వేయించరని పేర్కొన్నారు. ప్రతి ఒక్కకూ బీఆర్ఎస్ పార్టీకి అండగా ఉండాలన్నారు. మంజుల, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ రూరల్: కారు గుర్తుకు ఓటు వేయాలని కూలీలను అభ్యర్థిస్తున్న కవిత, నాయకులు



కురవి: కంచర్లగూడెం తండాలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

### బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం

కురవి: కురవి, సీరోలు మండలాల్లో బీఆర్ఎస్ శ్రేణు లు ఇంటింటా ప్రచారం ముమ్మరంగా చేశారు. కంచర్లగూడెం తండాలో మ్యానిఫెస్టోను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సం క్షేమ పథకాలు కొనసాగుతాయన్నారు. పార్టీ సీనియర్, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## హరిప్రియానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

గార్ల, నవంబర్ 25: బీఆర్ఎస్ ఇల్లెందు అభ్యర్థి, ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ బీసీసెల్ అధ్యక్షుడు తోట కొండల్‌రావు అన్నారు. శనివారం బుద్ధారం తండాలో ఎన్నికల మ్యానిఫెస్టోను గడప గడపకూ వివరిస్తూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే హరిప్రియా నాయక్‌తోనే నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని తెలిపారు. కాంగ్రెస్ నాయకుల మాయమాటలు నమ్మి మోసపోవద్దని, కారు గుర్తుకు ఓటు వేసి హరిప్రియా నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు పానుగంటి రాధ, నాయకులు భిక్షం, మహేశ్, ధనుంజయ్, మోహన్ యాదవ్, పీ రాము, వీనయ్, వినోద్, ఉపేందర్, పాసి పంగు సాయి, భారతి, బంగారి పాల్గొన్నారు.

### కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు

గార్ల: ముల్కనూర్ గ్రామంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన 40 కుటుంబాలు శుక్రవారం రాత్రి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా నిలుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శీలంశెట్టి రమేశ్, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు పానుగంటి రాధాకృష్ణ, నాయకులు వెంకటేశ్వర్లు, నరేశ్, ఉప సర్పంచ్ సలీం, అనిల్, యాకూబ్, రాంచద్రు, భాస్కర్, ఉప్పలయ్య, వెంకటేశ్, కృష్ణ పాల్గొన్నారు.



గార్ల: బీఆర్ఎస్‌లో చేరి నినాదాలు చేస్తున్న నాయకులు, కార్యకర్తలు



బుద్ధారం తండాలో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు